అంకితభావంతో పనిచేయాలి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

గుండాల, సెప్టెంబర్ 11: అన్ని శాఖల అధికారులు అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో వైద్య శిభిరాలు నిర్వహించాలని వైద్యాధికారికి సూచనలు సలహాలు ఇచ్చారు. ముందుగా మండలంలోని 23 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. తహసీల్దార్ ఇమ్మాన్యూయేల్, ఎంపీడీవో సత్యనారాయణ, సీఐ రవీందర్, ఎస్ఐ రాజమౌళి, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకే ప్రాధాన్యత

పర్సనల్ మేనేజర్ జీవీ మోహన్‌రావుతో మాట్లాడుతున్న నాయకులు

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 11: ఎనిమిది రోజులుగా సోలార్ సెక్యూరిటీ గార్డులు చేస్తున్న ఆందోళన బుధవారం విరమించారు. జీఎం కార్యాలయం ఎదుట సింగరేణి అధికారులు, సీఐటీయూ నాయకులకు మధ్య జరిగిన చర్చల్లో ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ నాయకులు షేక్ యాకూబ్ షావలి, తాళ్లూరి కృష్ణలు మాట్లాడుతూ.. కార్మికుల పరిస్థితిని గమనించి ఎస్‌వోటూజీఎంతో పాటు పర్సనల్ మేనేజర్ జీవీ మోహన్‌రావుతో చర్చలు జరిపామన్నారు. జగన్, బన్సీలాల్, సక్రు, తేజ, సెక్యూరిటీ గార్డులు గాంధీ, కిరణ్ పాల్గొన్నారు.

'ఆఫ్ టైప్' మొక్కలపై నిర్ణయం తీసుకోండి

బాధితుడి సమస్యపై హైకోర్టు ఆదేశం

దమ్మపేట రూరల్, సెప్టెంబర్ 11 : ఓ రైతుకు తెలంగాణ ఆయిల్‌ఫెడ్ సరఫరా చేసిన ఆఫ్ టైప్ పామాయిల్ మొక్కల సమస్యపై రెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నందా ఆదేశాలు జారీ చేశారు. గత నెల 27న కేసు ముగిసినప్పటికీ ఆదేశాల ప్రతిని హైకోర్టు వెబ్‌సైట్‌లో బుధవారం పెట్టారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం నారాయణపురానికి చెందిన పుచ్చకాయల సోమిరెడ్డి 2018లో 12 ఎకరాల్లో పామాయిల్ మొక్కలు నాటారు. సాధారణంగా మొక్కలు నాటిన మూడేళ్ల తర్వాత దిగుబడి వస్తుంది. అయితే సుమారు 500 మొక్కలు నాటి ఆరేళ్లయినా గెలలు రాకపోవడంతో గుర్తించారు. తనకు జరిగిన రూ.60 లక్షల నష్టాన్ని ఆయిల్‌ఫెడ్ చెల్లించాలని కోరుతూ వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఉద్యాన శాఖ డైరెక్టర్, తెలంగాణ ఆయిల్‌ఫెడ్‌లకు వేర్వేరుగా రైతులు వినతిపత్రాలు సమర్పించారు. అంతేకాక దీనిపై ఏపీలోని పెదవేగి ఆయిల్‌ఫామ్ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డాక్టర్ ప్రసాద్, ఖమ్మం జిల్లా ఉద్యాన అధికారులు పామాయిల్ తోటను సందర్శించి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. అయితే ప్రభుత్వం తన వినతిపై స్పందించకపోవడంతో సోమిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రైతు సోమిరెడ్డి వినతులపై రెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని కోర్టు ఆదేశాల్లో పేర్కొంది. సోమిరెడ్డి తరపున న్యాయవాది సత్యసాధన్ వాదనలు వినిపించారు.

సమస్యలు ఉంటే చెప్పాలి..

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 11: రైతులకు సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని వ్యవసాయ సహాయ సంచాలకుడు లాల్‌చంద్ అన్నారు. బుధవారం మండలంలోని రైతువేదికలో వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రం అగ్రి లీగల్ క్లినిక్‌ను సందర్శించారు. పారాలీగల్ వాలంటీర్ సతీష్ ఖండేల్‌వాల్ రైతులకు చేస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సుమన్, రైతు వేదిక సిబ్బంది పాల్గొన్నారు.

దుండగుల దాడిలో దంపతులకు గాయాలు

అశ్వారావుపేట, సెప్టెంబర్ 11: ఒక ఇంట్లో చోరీకి పాల్పడిన దుండగులు దంపతులపై దాడికి పాల్పడి బంగారు ఆభరణాలు దోచుకెళ్లారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని నారంవారిగూడెం కాలనీలో నివాసం ఉంటున్న తుమ్మలపల్లి సూర్యనారాయణ ఇంట్లోకి మంగళవారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో ఇద్దరు దొంగలు చొరబడ్డారు. ఇంట్లో నిద్రిస్తున్న సూర్యనారాయణపై దాడి చేస్తుండగా ఆయన భార్య కళావతి కేకలు వేసింది. ఆమెపై కూడా దాడి చేసి మెడలో ఉన్న 2 కాసుల బంగారు పుస్తెల తాడును లాక్కెళ్ళారు. స్థానికుల సహకారంతో దాడిలో గాయపడ్డ సూర్యనారాయణను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివ రామకృష్ణ తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, RIZWANA (OLD NAME). R/O. Q.NO. BAE-9, C COLONY, KTPS, PALWANCHA, BHADRADRI KOTHAGUDEM DIST, TELANGANA.Changed my name as RIZWANA BEGUM (NEW NAME) W/O. NEDHURY KIRAN KUMAR.
KMM

ఒరిజినల్ డాక్యుమెంటు పోయినవి

నేను శీలం రాజేశ్వరావు S/o.దుర్గారావు, R/o. H.No.5-5-189/243-4టి, సంభానినగర్, ఖమ్మం (అ),ఖమ్మం జిల్లా, నేను ది.18-08-2024 నాడు ఖమ్మం కాల్వొడ్డు నుండి ఇంటికి వస్తుండగా గాంధీచౌక్ సమీపంలో నా ఒరిజినల్ డాక్యుమెంట్ : 4304/2011 కు సంబంధించి ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ : 5635/1993 పోయినవి. దొరికిన వారు పై అడ్రస్‌కు అందచేయగలరు.
Cell :9885484607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

కొత్త ఓట్ల నమోదుకు సహకరించండి..

రాజకీయ పార్టీ నాయకులకు సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ వేణు గోపాల్

అశ్వారావుపేట, సెప్టెంబర్ 11: నియోజకవర్గ వ్యాప్తంగా కొత్త ఓటు నమోదుకు సహకరించాలని, గ్రామాల వారీగా యువతను ఓటు నమోదు చేసుకునేలా దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బుధవారం ఆయన ఓటరు జాబితాపై రాజకీయ పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కొత్త ఓటు నమోదుతో పాటు చేర్పులు, మార్పులు, తొలగింపునకు అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. ఇప్పటికే బీఎల్‌వోలు చేపట్టిన ఇంటింటి సర్వే 51శాతం పూర్తయ్యిందని, కచ్చితమైన ఓటరు జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల సహకారం అవసరం ఉందన్నారు. సమావేశంలో తహసీల్దార్ పి.కృష్ణ ప్రసాద్, నయాబ్ తహసీల్దార్ రామకృష్ణ, నాయకులు యూస్ ప్రకాశ్‌రావు, సత్యవరపు సంపూర్ణ, చిన్నంశెట్టి సత్యనారాయణ, తుమ్మా రాంబాబు, కె.పుల్లయ్య, బి.చిరంజీవి, గన్నిన రామకృష్ణ పాల్గొన్నారు.

అడవుల సంరక్షణ.. అందరి బాధ్యత

అశ్వారావుపేట : ర్యాలీ నిర్వహిస్తున్న అటవీ ఉద్యోగులు

అశ్వారావుపేట, సెప్టెంబర్ 11: అడవుల సంరక్షణతోనే సంపూర్ణ ఆరోగ్యం అభిస్తుందని ఫారెస్ట్ రేంజర్ ఎం.మురళీ స్పష్టం చేశారు. విధి నిర్వహణలో అడవుల రక్షణకు అందించిన అమరుల సేవలు స్ఫూర్తిణీయమని అన్నారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని ఉద్యోగులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. రేంజ్ పరిధిలోని ఫారెస్టర్లు, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 11 : పట్టణంలోని అటవీశాఖ కార్యాలయంలో అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. పట్టణంలో ఎఫ్‌డీవో వెంకన్న ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

మణుగూరు టౌన్, సెప్టెంబర్ 11: జాతీయ అటవీ అమరుల దినోత్సవం సందర్భంగా మణుగూరు రేంజర్ ఉపేంద్ర ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రదర్శన మానవ హారం నిర్వహించారు.

దమ్మపేట, సెప్టెంబర్ 11: అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని దమ్మపేట అటవీశాఖ రేంజర్ కరుణాకరాచారి అన్నారు. బుధవారం అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా తొలుత దమ్మపేట ఫారెస్టు కార్యాలయం నుంచి మందలపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించి మందలపల్లి సెంటర్‌లో మానవహారం చేపట్టారు.

గణేశ్ మండపాల్లో అన్నదానాలు

పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి

దమ్మపేట, సెప్టెంబర్ 11: మండల కేంద్రమైన దమ్మపేట కార్పెంటర్స్ కాలనీలో నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదానంలో వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు పాల్గొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. పార్కులగండిలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పూజలు చేశారు.

కొత్తగూడెం అర్బన్/ పాల్వంచ, సెప్టెంబర్ 11 : రైటర్‌బస్తీ గొల్లగూడెంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా డబ్ల్యూబీజీ యూత్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం నిర్వహించారు.

మణుగూరు టౌన్, సెప్టెంబర్ 11: మణుగూరు అంబేద్కర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సీఐ సతీష్ ప్రారంభించారు.

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 11: మండల పరిధిలోని వినాయకపురం, పాతమామిళ్లవారిగూడెం, ఆసుపాక, నారాయణపురం గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

పాల్వంచ, సెప్టెంబర్ 11 : పట్టణంలోని వర్తకసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఐదో రోజు బుధవారం గరిక పూజ నిర్వహించారు.

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 11: ఇల్లెందు పట్టణంలోని 12వ వార్డులో కొలువుదీరిన గణేషుడిని ఉద్యమ నాయకుడు సిలివేరి సత్యనారాయణ, అనిత దంపతులు దర్శించుకుని అన్నదానాన్ని ప్రారంభించారు.

అశ్వాపురం, సెప్టెంబరు 11: మండల పరిధిలోని మొండికుంటలో తుమ్మలచెరువు రోడ్‌లో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద భక్తులకు నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని సీఐ అశోక్‌రెడ్డి ప్రారంభించారు.

అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 11: పట్టణంలోని జవహర్ స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలోని గణనాథుడిని విద్యార్థులు, నిర్వాహకులు నిమజ్జనానికి తరలించారు.

జూలూరుపాడు, సెప్టెంబర్ 11 : మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వినాయకుడు వన గణపతి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

ఆళ్లపల్లి, సెప్టెంబర్ 11: మండల పరిధిలోని మర్కోడు రామలయం గణనాథునికి ప్రత్యేక పూజలు చేసి అన్నదానాన్ని నిర్వహించారు.

మణుగూరు టౌన్, సెప్టెంబర్ 11: పట్టణంలోని రాజుపేటలో గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేశ్ మారాజుకు జై అంటూ వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు.

ఆళ్ళపల్లి,సెప్టెంబర్ 11: మర్కోడు అంబేద్కర్ కాలనీలో వినాయక విగ్రహాన్ని ఊరేగింపు మధ్య నిమజ్జనానికి తరలించారు.

పినపాక (కరకగూడెం), సెప్టెంబర్ 11: కరకగూడెం మండలంలోని ఈ బయ్యారం గ్రామానికి చెందిన ముస్లిం యువకుడు పాషా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో చేస్తున్న సేవలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. బుధవారం చేపట్టిన అన్నదానం కార్యక్రమంలో పాషా తనపంతు సాయంగా పనిచేయడంతో అందరూ అభినందించారు.

వరద బాధితులకు సాయం

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 11 : మండలంలోని ఉల్వనూరులో ఇటీవల వరదలకు నష్టపోయిన పలు కుటుంబాలకు పాల్వంచకు చెందిన కొందరు విలేకర్లు నిత్యావసర సరుకులను బుధవారం అందించారు. 60 కుటుంబాల్లో ఒక్కో కుటంబానికి 10 కిలోల బియ్యం, పదిరకాల సరుకులను సందీప్, నజీర్, మహేష్ అందించారు. కార్యక్రమంలో రవి, అబ్బురాం, భద్రం, జగదీష్, నిమ్మల రాంబాబు పాల్గొన్నారు. లయన్స్‌క్లబ్ సభ్యులు 50 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

ఫారెస్టు బీట్ ఆఫీసర్ మృతి

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 11: ఫారెస్టు బీట్ ఆఫీసర్ బాలరాజు (57) అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. ఇల్లెందు పరిధిలోని లలితాపురం చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న ఆయన కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఖమ్మంలో చికిత్స తీసుకుంటుండగా మృత్యువాత పడ్డారు. అటవీశాఖ అధికారులు బాలరాజు కుటుంబానికి సానుభూతి తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 11 : మండలంలోని పూసలతండాకు చెందిన బాదావత్ స్వాతి(23) గడ్డిమందు తాగి చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందింది. గత నెల 22వ తేదీన స్వాతి గడ్డిమందు తాగింది. కుటుంబ సభ్యులు చికిత్స కోసం పాల్వంచ, కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిల్లో చికిత్స జరిపించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కొత్తగూడెంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఈ నెల పదో తేదీన చేర్పించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

దర్జాగా సింగరేణి స్థలం కబ్జా

కబ్జాకు గురైన స్థలం ఇదే..

కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 11 : సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలోని బర్మాక్యాంప్‌లో ఉన్న సింగరేణి స్థలాన్ని కొంతమంది దర్జాగా కబ్జా చేస్తున్నారు. బర్మాక్యాంప్ ఏరియాలో పాత క్వార్టర్లను వదిలేసి సింగరేణి అత్యాధునిక క్వార్టర్ల నిర్మాణం చేస్తున్నారు. సీఎంపీఎఫ్ కార్యాలయం వెనుక కొత్త క్వార్టర్ల నిర్మాణం పక్కనే బర్మాక్యాంప్, సుబ్బయ్య నగర్‌లో దర్జాగా బుధవారం కొంతమంది జేసీబీతో స్థలాన్ని చదును చేస్తున్నారు. విషయం తెలుసుకున్న సింగరేణి ఎస్అండ్‌పీసీ, ఎస్టేట్ అధికారులు మెరుపుదాడులు చేశారు. ఖాళీ స్థాలు కూడా కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

వెంటనే జీతాలు చెల్లించాలి

అశ్వాపురం, సెప్టెంబర్ 11: మిషన్ భగీరథ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐదు నెలలుగా వేతనాలు రాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని పదిరోజులుగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్నా అధికారులు స్పందించడం లేదని వాపోయారు. జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు బుధవారం మిషన్ భగీరథ డీఈ, రిషి కన్‌స్ట్రక్షన్ సూపర్‌వైజర్లకు సమ్మె నోటీసు ఇచ్చారు. మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేడు ఖమ్మంలో స్పాట్ అడ్మిషన్లు

దమ్మపేట రూరల్, సెప్టెంబర్ 11: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చేరడానికి గురువారం ఖమ్మంలో అడ్మిషన్లు జరుగుతాయని దమ్మపేట ప్రిన్సిపాల్ డా.కె.వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటలో తెలిపారు. ఖమ్మం రీజియన్ పరిధిలో 5 నుంచి 9వ తరగతి వరకు కాళీగా వున్న సీట్లను ఖమ్మంలోని అంబేద్కర్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయన్నారు. ఆసక్తి వున్న వారు స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్‌కు ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని కోరారు.

ఏఐసీసీకి ఖర్గే రాజీనామా చేయాలి

టేకులపల్లి, సెప్టెంబర్ 11: ఏఐసీసీకి మల్లిఖార్జున్ ఖర్గే వెంటనే రాజీనామా చేయాలని ఎంఆర్‌పీఎస్ (ఎంఎస్‌పీ) అనుబంధ సంఘాల జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ అన్నారు. బుధవారం రాంపురం పంచాయతీ హరిజనవాడలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటామన్న మాల మహానాడుకు పరోక్షంగా మద్దతు ఇస్తున్న ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లిఖార్జున్ ఖర్గే రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నాడని, ఖర్గే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కొండరావు, శ్రీనివాసరావు, శంకర్, వెంకటేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 11: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి ప్రియాంక అన్నారు. బుధవారం మండల పరిధిలోని రంగాపురం, మర్రిగూడెంలో ఎర్రగుంట ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యాధికారి ప్రియాంక జ్వర పీడితులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు

పినపాక (కరకగూడెం), సెప్టెంబర్ 11: కరకగూడెం మండలంలోని ఎల్చిరెడ్డిపల్లి, సీతారాంపురం గ్రామాలలో బుధవారం పినపాక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. వైద్యులు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మెడికల్ ఆఫీసర్ డా దుర్గా భవానీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తుమ్మలగూడెం, దేవరనాగారంలో మెడికల్ ఆఫీసర్ డా.మధు వైద్యశిబిరాలు నిర్వహించారు. 75 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

దుమ్ముగూడెం, సెప్టెంబర్ 11: మండల పరిధిలోని నడికుడిలో నర్సాపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఆరోగ్య వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో వైద్యులు సుభాష్ రోగులకు పరీక్షలు నిర్వహించి జ్వరపీడితుల నుంచి రక్తనమూనాలు సేకరించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. శిబిరంలో వైద్యసిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయంలో రికార్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్

బూర్గంపహాడ్(భద్రాచలం), సెప్టెంబరు 11: భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో టికెట్ కౌంటర్ల విధులు నిర్వహిస్తున్న రికార్డ్ అసిస్టెంట్ చంటికుమార్‌ను ఆలయ ఈవో రమాదేవి బుధవారం సస్పెండ్ చేశారు. రికార్డ్ అసిస్టెంట్ చంటికుమార్ టికెట్ కౌంటర్ల వద్ద విధులు నిర్వహిస్తూ ఆలయానికి సంబంధించి రూ.3.42 లక్షలు సొంత ఖర్చులకు వినియోగించి వాటిని జమచేయకపోవడంతో సమాచారం తెలుసుకున్న ఆలయ ఈవో చంటికుమార్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

దమ్మపేట రూరల్, సెప్టెంబర్ 11: ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా నాయకుడు పుల్లయ్య దుయ్యబట్టారు. దమ్మపేటలోని సుందరయ్య భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్సు మినహా ఏవీ అమలు చేయడం లేదన్నారు. మోరంపూడి శ్రీనివాసరావు, పిట్టల అర్జున్, దొడ్డా లక్ష్మీనారాయణ, మోరంపూడి కేశవ రావు, శోబన్‌బాబు పాల్గొన్నారు.

సీతయ్య మృతికి నివాళి

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 11: ఇల్లెందు మండలం సుభాష్‌నగర్ పంచాయతీకి చెందిన సొంద్ సీతయ్య(60) అనారోగ్యంతో మృతిచెందారు. బుధవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య సీతయ్య స్వగృహానికి వెళ్లి భౌతికకాయంపై పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వరద రామచంద్రయ్య, ఆళ్ల నాగేశ్వరరావు, ఆముదాల ప్రసాద్, ప్రసన్న పాల్గొన్నారు.

ఘనంగా భద్రాద్రి రామయ్య కల్యాణం

బూర్గంపహాడ్(భద్రాచలం), సెప్టెంబర్ 11: భద్రాచలంలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో అర్చకులు బుధవారం స్వామివారికి ఘనంగా నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

కార్మికుల సంక్షేమానికే ప్రాధాన్యత
మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

పారిశుధ్య కార్మికులకు సేఫ్టీ కిట్‌ను అందిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ సీతాలక్ష్మి

కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 11 : కొత్తగూడెం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు అహర్నిశలు కష్టపడుతున్నారని, కార్మికుల సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శానిటరీ సిబ్బంది రెయిన్ కోట్, సబ్బులు, నూనె తదితరాలతో కూడిన సేఫ్టీ కిట్‌ను కార్మికులకు అందించారు. మున్సిపల్ కమిషనర్ టి.శేషాంజన్‌స్వామి, కౌన్సిలర్ కంచర్ల జమలయ్య, ప్రసాద్, రవికుమార్, అశోక్‌చౌహాన్ పాల్గొన్నారు.

గణిత ఒలంపియాడ్‌లో విద్యార్థుల సత్తా

పాల్వంచ, సెప్టెంబర్ 11 : ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 14వ జాతీయ స్థాయి సీఆర్ రావు స్టాటిస్టిక్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో పాల్వంచ నవభారత్ పబ్లిక పాఠశాల విద్యార్థులు ర్యాంకులు కైవసం చేసుకున్నారు. బోయపాటి శ్రీచైత్ర 2వ ర్యాంకు, నాగసాయి కృష్ణ తేజ 4వ ర్యాంకు కైవసం చేసుకున్నారు. వీరిని ప్రిన్సిపాల్ ఎంవీఎస్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక

మాట్లాడుతున్న ఎంఈవో రాంసింగ్

టేకులపల్లి, సెప్టెంబర్ 11: ప్రతిభ కలిగిన మండల స్థాయి క్రీడాకారులను జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తున్నట్లు ఎంఈవో తాగూర్ రాంసింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి గేమ్స్ ఫెడరేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 19న బాలురు, 20న బాలికల క్రీడా పోటీలు టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నామని, ప్రతిభ కలిగిన క్రీడాకారులను కొత్తగూడెంలో జరిగే జోనల్ స్థాయి పోటీలకు పంపిస్తామని తెలిపారు. జగన్, రవి, రంగరావు, రాంచందర్‌సింగ్, బుగ్గ వెంకటేశ్వర్లు, శేఖర్, మోతీలాల్, మంజీలాల్, మధన్, సీతాదేవి, నాగలక్ష్మి, శంకర్, మహేష్ పాల్గొన్నారు.

విద్యార్థుల వివరాలు నమోదు చేయాలి

మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్‌కుమార్

పాల్వంచ, సెప్టెంబర్ 11 : ప్రభుత్వ, ప్రైవేట్ అన్ని పాఠశాలల్లోని విద్యార్థులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి నేషనల్ రిపోర్టు యూ డైస్ ప్లస్‌లో సైతం వివరాలను పూర్తి చేయాలని జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ సతీష్‌కుమార్ అన్నారు. పాల్వంచ బొల్లోరిగూడెంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డీసీఈబీ చైర్మన్ అండ్ సెక్రటరీ మాధవరావు, ఎంఎన్‌వో ప్రకాశరావు, ఆర్‌పీ రాజశేఖర్, సీఆర్‌పీలు చందు, శ్రీన